


# లేఖనములు – SCRIPTURES

**యేసయ్య జీవముగల నామమునకు మహిమ కలుగును గాక!**

**మూలవాక్యము: యోహాను 5:39** లేఖనముల యందు మీకు నిత్యజీవము కలదని తలంచుచు వాటిని పరిశోధించుచున్నారు, అవే నన్నుగూర్చి సాక్ష్యమిచ్చుచున్నవి.

*పలుకబడినది వాక్కు. వ్రాయబడినది లేఖనము. పలుకబడిన మాట విన్న వారికి మాత్రమే సొంతం. కాని వ్రాయబడిన లేఖనము ఎన్ని తరాలకైన, యుగాలకైన వాటిని చదివే వారందరికీ సొంతం. దేవుని మాటలు పలుకబడి, వ్రాయబడి మానవ కోటి నిత్యజీవము పొందటానికై దేవుని ప్రణాళిక చొప్పున మనకు అందించబడ్డాయి. వాటిని నేటికి మనం ఆనందిస్తూ, అనుభవిస్తూ, పరిశోధిస్తూ ఉన్నాం. లేఖనములను గూర్చిన మరి కొన్ని సత్యాలు తెలుసుకుందాం.*

1. **లేఖనములు తప్పక నెరవేరును: లూకా 4:21** సమాజ మందిరములో నున్న వారందరు ఆయనను తేరిచూడగా, ఆయన నేడు మీ వినికిడిలో ఈ **లేఖనము నెరవేరినదని వారితో చెప్పసాగెను.**
2. **లేఖనము నిరర్థకం కానేరదు: యోహాను 10:35** **లేఖనము నిరర్థకము కానేరదు** గదా, దేవుని వాక్యమెవరికి వచ్చెనో వారే దైవములని చెప్పిన యెడల నేను దేవుని కుమారుడనని చెప్పినందుకు
3. **లేఖనములలో ప్రవచనములు ఉన్నాయి: 2 పేతురు 1:20** ఒకడు తన ఊహను బట్టి చెప్పుట వలన **లేఖనములో ఏ ప్రవచనమును పుట్టదని మొదట గ్రహించుకొనవలెను.**
4. **లేఖనము వలన ఆదరణ: రోమా 15:4** ఏలయనగా ఓర్పువలనను, **లేఖనముల వలని ఆదరణవలనను** మనకు నిరీక్షణ కలుగుటకై పూర్వమందు వ్రాయబడినవన్నియు మనకు బోధ కలుగు నిమిత్తము వ్రాయబడి యున్నవి.
5. **లేఖనము వలన నిరీక్షణ: రోమా 15: 4** ఏలయనగా ఓర్పువలనను, లేఖనముల వలని ఆదరణవలనను **మనకు నిరీక్షణ కలుగుటకై** పూర్వమందు వ్రాయబడినవన్నియు మనకు బోధ కలుగు నిమిత్తము వ్రాయబడి యున్నవి.
6. **లేఖనము యందు వాగ్దానములు ఉన్నాయి: రోమా 1:4** దేవుడు తన కుమారుడును మన ప్రభువునైన యేసుక్రీస్తు విషయమైన ఆ సువార్తను **పరిశుద్ధ లేఖనముల యందు తన ప్రవక్తల ద్వారా ముందు వాగ్దానముచేసెను.**
7. **లేఖనములు హృదయములను మండిస్తాయి: లూకా 24:32** అప్పుడు వారు ఆయన త్రోవలో మనతో మాటలాడుచు **లేఖనములను మనకు బోధపరచుచున్నప్పుడు మన హృదయము మనలో మండుచుండలేదా** అని యొకనితో ఒకడు చెప్పుకొనిరి.




## లేఖనములను మనమేమి చేయాలి?

**A.** **లేఖనములు నమ్మాలి: యోహాను 2:22** ఆయన మృతులలో నుండి లేచిన తరువాత ఆయన ఈ మాట చెప్పెనని ఆయన శిష్యులు జ్ఞాపకము చేసికొని, **లేఖనమును యేసు చెప్పిన మాటను నమ్మిరి.**

**B.** **లేఖనములు పరిశోధించాలి: అ. కా. 17:11** వీరు థెస్సలొనీకలో ఉన్న వారికంటె ఘనులైయుండిరి గనుక ఆసక్తితో వాక్యమును అంగీకరించి, పౌలును సీలయును చెప్పిన సంగతులు ఆలాగున్నవో లేవో అని ప్రతి దినమును **లేఖనములు పరిశోధించుచు వచ్చిరి.**

**C.** **లేఖనముల యందు వ్రాయబడిన సంగతులు అతిక్రమింపకూడదు: 1 కొరింథి 4:6** సహోదరులారా, మీరు మమ్మును చూచి, **లేఖనముల యందు వ్రాసియున్న సంగతులను అతిక్రమింపకూడదని నేర్చుకొని,** మీరొకని పక్షమున మరియొకని మీద ఉప్పొంగకుండునట్లు, ఈ మాటలు మీ నిమిత్తమై నా మీదను అపొల్లో మీదను పెట్టుకొని సాదృశ్యరూపముగా చెప్పియున్నాను.

**D.** **మనస్సులు తెరచి లేఖనములు గ్రహించాలి: లూకా 24:45** అప్పుడు వారు **లేఖనములు గ్రహించునట్లుగా ఆయన వారి మనస్సును తెరచి**

**E.** **ప్రతి లేఖనము ఉపదేశించాలి: 2 తిమోతి 3:16** దైవజనుడు సన్నద్ధుడై ప్రతి సత్కార్యమునకు పూర్ణముగా సిద్ధపడి యుండునట్లు దైవావేశము వలన కలిగిన **ప్రతి లేఖనము ఉపదేశించుటకును**, ఖండించుటకును, తప్పుదిద్దుటకును, నీతి యందు శిక్ష చేయుటకును ప్రయోజనకరమైయున్నది.

### *యేసు క్రీస్తును గూర్చిన లేఖనములు:-*

**a)** **యేసు క్రీస్తు పుట్టుకను గూర్చిన లేఖనము నెరవేరుట: యోహాను 7:42** **క్రీస్తు దావీదు సంతానములో పుట్టి దావీదు ఉండిన బేత్లెహేమను గ్రామములో నుండి వచ్చునని లేఖనము చెప్పుట లేదా అనిరి.**

**b)** **యేసు క్రీస్తు అప్పగింపబడునను లేఖనము నెరవేరుట: యోహాను 13: 18** మిమ్మునందరిని గూర్చి నేను చెప్పలేదు; నేను ఏర్పరచుకొనినవారిని ఎరుగుదును గాని **నాతో కూడ భోజనము చేయువాడు నాకు విరోధముగా తన మడమ యెత్తెను అను లేఖనము నెరవేరుటకై యీలాగు జరుగును.**

**c)** **యేసును అప్పగించువాడు నశించును అను లేఖనము నెరవేరుట: యోహాను 17:12** నేను వారి యొద్ద ఉండగా నీవు నాకు అనుగ్రహించిన వారిని నీ నామమందు కాపాడితిని; నేను వారిని భద్రపరచితిని గనుక **లేఖనము నెరవేరునట్లు నాశనపుత్రుడు తప్ప వారిలో మరి ఎవడును నశింపలేదు.**

**d)** **యేసు వస్త్రములను గూర్చిన లేఖనము నెరవేరుట: యోహాను 19: 24** వారు దానిని చింపక అది ఎవనికి వచ్చునో అని దాని కోసరము చీట్లు వేయుదమని యొకరితో ఒకరు చెప్పుకొనిరి వారు నా వస్త్రములను తమలోపంచుకొని **నా అంగీ కోసరము చీట్లు వేసిరి అను లేఖనము నెరవేరునట్లు ఇది జరిగెను;** ఇందుకే సైనికులు ఈలాగు చేసిరి.




e) **యేసు యొక్క ఎముకలను గురించిన లేఖనము నెరవేరుట: యోహాను 19: 36** **అతని యెముకలలో ఒకటైనను విరువబడదు అను లేఖనము నెరవేరునట్లు ఇవి జరిగెను.**

f) **యేసు యొక్క మరణము మరియు పునరుత్థానమును గూర్చిన లేఖనము: 1 కొరింథీ 15: 3,4**
నాకియ్యబడిన ఉపదేశమును మొదట మీకు అప్పగించితిని అదేమనగా **లేఖనముల ప్రకారము క్రీస్తు మన పాపములనిమిత్తము మృతిపొందెను**, సమాధిచేయబడెను,
**లేఖనముల ప్రకారము మూడవదినమున లేపబడెను.**

g) **యేసే క్రీస్తయి ఉన్నాడని లేఖనము తెలియజేయుట: అ. కా. 17:3** నేను మీకు ప్రచురముచేయు **యేసే క్రీస్తయి యున్నాడనియు లేఖనములలో నుండి దృష్టాంతములనెత్తి విప్పి చెప్పుచు**, వారితో మూడువిశ్రాంతి దినములు తర్కించుచుండెను.

h) **యేసు క్రీస్తు రెండవ రాకడను గూర్చిన లేఖనము: లూకా 21:22** **లేఖనములలో వ్రాయబడినవన్నియు నెరవేరుటకై అవి ప్రతి దండన దినములు.**

**హెచ్చరిక 1:** **లేఖనములు ఎరుగని వారు పొరబడతారు. జాగ్రత్త: మత్తయి 22:29** అందుకు **యేసు లేఖనములను గాని దేవుని శక్తిని గాని ఎరుగక మీరు పొరబడుచున్నారు.**

**హెచ్చరిక 2:** **లేఖనములు అపార్థము చేయువారున్నారు. జాగ్రత్త: 2 పేతురు 3:16** వీటిని గూర్చి తన పత్రికలన్నిటిలోను బోధించుచున్నాడు; అయితే వాటిలో కొన్నిసంగతులు గ్రహించుటకు కష్టమైనవి. వీటిని విద్యావిహీనులును , అస్థిరులైనవారును, తక్కిన **లేఖనములను అపార్థము చేసినట్లు, తమ స్వకీయ నాశనమునకు అపార్థము చేయుదురు.**

***ALERT:***

***లేఖనము అందరిని పాపములో బంధించెను:*** **గలతీ 3:22** యేసుక్రీస్తు నందలి విశ్వాసమూలముగా కలిగిన వాగ్దానము విశ్వసించు వారికి అనుగ్రహింపబడునట్లు, **లేఖనము అందరిని పాపములో బంధించెను.**

**పరిశుద్ధ బైబిల్ గ్రంథంలో ప్రభువైన యేసు క్రీస్తు గూర్చి చెప్పబడిన వందలాది ప్రవచనములు అందరి వినికిడిలో, దృష్టిలో, నేటి వరకు నెరవేరాయి. ఎందుకంటే ఆయన సత్యం గనుక, మన మందరం ఈ లేఖనములను జాగ్రత్తగా చదివి ఆశీర్వాదాలు పొందుదాం. దేవుడు మిమ్ము‌ను దీవించునుగాక..... ఆమెన్...ఆమెన్....ఆమెన్**